# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ శనివారం, 12 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 253 పేజీలు 09 వెల : 6/-


## అమెరికాపై 125శాతం సుంకాలు ప్రకటించిన చైనా



చైనా : అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. ఇక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినట్టైంది. మరోవైపు అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అమెరికా చర్చలకు రావాలంటే తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే.. మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌరవం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.

## మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం



2లో..

● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ (సీతక్క)

### నెక్లెస్ రోడ్డులో

## జ్యోతిరావు పూలే విగ్రహం

### ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి ..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తి ప్రదాత అని, ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పూలే జయంత్యుత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శిగా, బహుజన చైతన్య దీప్తిగా నిలిచి వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే సామాజిక సాధికారత కోసం తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం తీసుకున్న సమగ్ర కుల గణన, బీసీలకు 42 శాతం కోటా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ సాధికారత నిర్ణయాలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు.

### స్టాచ్యూ కోసం స్థల పరిశీలన

మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఆయన జయంతి రోజే హైదరాబాద్ నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తదితరులతో కలిసి సీఎం స్థలాన్ని పరిశీలించారు. స్టాచ్యూ స్థలం కోసం సర్వే చేసి పూర్తిస్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్‌లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ రూపకల్పన చేయాలని చేయాలని సూచించారు.

## జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలి



● బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నెక్లస్ రోడ్డు వద్ద జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ యోచనను స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కార్వాన్ లో పూలే జయంతి వేడుకల్లో కవిత పాల్గొని, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. పూలే విగ్రహ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి స్థల పరిశీలన చేశారనే విషయం తెలిసిందని అన్నారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో కూడా ఏర్పాటు చేయాలని, విగ్రహం ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని కవిత పేర్కొన్నారు.

## ఉమ్మడి జిల్లాల్లో ఆసుపత్రుల అభివృద్ధికి రూ.85 కోట్లు మంజూరు

6లో..




### కుటుంబ ప్రయోజనాలకే

## వారి ప్రాధాన్యం

### మా ప్రభుత్వ లక్ష్యం సమ్మిళిత అభివృద్ధి

### ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ నిశిత విమర్శ



**వారణాసి :** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రతిపక్షాలను తీవ్ర స్థాయిలో తూర్పారపడుతూ అధికారం కోసం వెంపర్లాడే వారి దృష్టి తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించుకోవడంపైనే ఉంటుందని, కానీ తన ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధి ధ్యేయంతో కృషి చేస్తుంటుందని చెప్పారు. వారణాసిలో రూ. 3880 కోట్లు విలువ చేసే 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'దేశ సేవలో మాకు మార్గం చూపే మంత్రం ఎల్లప్పుడూ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'. ఇదే స్ఫూర్తితో మేము ప్రతి పౌరుని పరిస్థితి మెరుగుదల కోసం ముందుకు సాగుతూనే ఉంటాం' అని ఉద్ఘాటించారు. ఇందుకు విరుద్ధంగా అధికార లాలస ఉన్నవారు రేయింబవళ్లు రాజకీయ క్రీడలు

మిగతా 9లో..

## కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం సూత్ర, పాత్రధారి రేవంత్ రెడ్డినే

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15- 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3డీ మంత్రతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకున్న తెలంగాణ రైతన్న కడుపు మీద కొట్టారు. ప్రజల దృష్టి మరల్చి, భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెర పోయి చూసింది. అక్కడ పర్యావరణ విధ్వంసం, మూగజీవుల ప్రాణాలు మాత్రమే తీయలేదు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం

మిగతా 9లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
12-04-2025



## నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటూ, సహాయం అందిస్తుందని సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజు లు తెలిపారు. అరకొండ రాజేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణానికి చెందిన లాల్ మహమ్మద్ అనారోగ్యంతో మరణించగా, సొసైటీ ఆధ్వర్యంలో లాల్ మహమ్మద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజు లు మాట్లాడుతూ, సొసైటీ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలకు, వారికి ఏదో రూపంగా సాయం చేస్తామని తెలిపారు. పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకల సందర్భంగా సొసైటీని సంప్రదించినట్లేయితే వారి వంతుగా తామే పేద ప్రజలకు సహాయం చేస్తామన్నారు. దేశంలో ఎంతోమంది ఆకలిలో అలమటించబోతున్నారని, వారందరికీ అందరం కలిసి ఆహారం పెట్టి, దేశంలో ఆకలి మరణం లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అరకొండ రాజేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, కార్యక్రమానికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు లోబో చింటూ, అజయ్, సాయి లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను పూజిస్తేనే జీవితానికి సార్ధకత

### వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





తల్లిదండ్రులను పూజిస్తేనే జీవితానికి సార్ధకత లభిస్తుందని వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్ళపల్లి రవీంద్ర అన్నారు.మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో ఉన్న పీఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులకు పాద పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పీఎస్ఆర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ, తిలక ధారణ, ప్రదక్షిణ పూజలు నిర్వహించారు.భారీ సంఖ్యలో విద్యార్థుల తల్లి దండ్రులు.ఈ పాద పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ కంటి పాపలు పాద పూజ చేస్తున్న తరుణంలో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. వారి బిడ్డలను ఎదకు హత్తుకుని ప్రేమాభి మానాలు చాటుకున్నారు.తల్లిదండ్రులు పిల్లలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆయురారోగ్యాలతో ఉ ండాలంటూ,ఉన్నత స్థానాలకు ఎదగాలంటూ ఆశీ ర్వదించారు.ఈ సందర్భంగా వీఎంఎఫ్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ..విశ్వంలో స్వార్థం లేని ప్రేమను చూపేది కేవలం తల్లిదండ్రులేనని తెలిపారు.దైవ సమానులైన తల్లిదండ్రులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. సృష్టిలో మొదటి గురువు.దైవము తల్లిదండ్రులే అని అన్నారు.పిల్లల హితము కోరే తల్లిదండ్రులను దేవుళ్ళుగా భావించి పూజించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని పట్టుదలతో చదవాలని సూచించారు.సంస్కారం లేని చదువు వ్యర్థమని పేర్కొన్నారు.తమ ఉన్నతికి పాటుపడ్డ తల్లిదండ్రుల కష్టానికి.కొంతవరకైనా రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలని కోరారు.పీఎస్ఆర్ కరస్పాండెంట్ డాక్టర్ సోమేశ్వరరావు మాట్లాడుతూ.క్షీరసాగర మథనంలో అమృతం లభించినప్పుడు దేవతలు పరస్పరం పంచుకున్నట్లు పురాణాలు చెప్తాయని, కానీ అదే అమృతం దొరికితే కడుపున పుట్టిన బిడ్డలకు పంచిపెట్టగలిగిన అమృత మూర్తులు తల్లిదండ్రులు అని కొనియాడారు. నేటి తరానికి తల్లిదండ్రుల ప్రాధాన్యత తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహజ ఆనంద యోగ సంస్థ వ్యవస్థాపకులు రమేష్ గురూజీ, పాఠశాల ప్రిన్సిపాల్ బీనా రాజీ, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.ఘనంగా పాదపూజ నిర్వహణ తొర్రూర్ లోని పీఎస్ఆర్ స్కూల్లో ఈరోజు పాదపూజ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ యోగా గురువు రమేష్ గురూజీ, వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ టి రవీంద్ర, ప్రిన్సిపల్ బినారేజీ, విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## కాసీపేట 2గని పై ఘనంగా పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియాలోని కాసిపేట 2 గని పై శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దేశానికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆయన సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, పిట్ కమిటీ నాయకులు కొండపల్లి నర్సయ్య, ఓవర్మెన్ కృష్ణ చారి, యూనియన్ నాయకులు, గని ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న టీఎన్జీవో నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో టీఎన్జీవో నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందితో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్త్రీ లకు సైతం సమాన హక్కులు కల్పించాలనే సదుద్దేశ్యంతో ముందుగా ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పించి, ఆమెను ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పురుషులతో పాటు సమానంగా స్త్రీ లను సైతం గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు తిరుపతి, రామ్ కుమార్, కేజియా రాణి, సునీత, మోసిన్, వెంకటేష్, గోపాల్, సంజీవ్, టీఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని టీజీ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా నాయకులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదిత సంఘాల నాయకులందరు కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పట్టణ కన్వీనర్ కొలుగూరి విజయ్ కుమార్, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, మాదిగ హక్కుల దండోరా నాయకులు, బిసి సంఘం నాయకులు దరిపెల్లి కనకయ్య, బత్తుల సరిత, వినోద, దాసరి సమత, మంతెన సుమన్, నాయకులు ముల్కల రమేష్, రామసాని సురేందర్, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, పోలు కుమార్, బొజ్జ గణేష్, మొగిలిచర్ల రాజేష్, సాదుల చింటూ, కిరణ్, సతీష్ లు పాల్గొన్నారు.

## అసమానతలను తొలగించేందుకు విశిష్ట కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభాపూలే

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సమాజంలో అసమానతలను తొలగించడంతో పాటు బాలికా విద్యను ప్రోత్సహించి మహిళలకు సమాన అవకాశాల కొరకు పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభాపూలే అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిభాపూలే 198వ జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ పురుషోత్తం, జిల్లా అధికారులు,కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై పూలే చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బడుగు,బలహీన,దళిత, గిరిజన ప్రజల సంక్షేమం కోసం,మహిళలు చదువు నేర్చుకోవాలనే సంకల్పంతో విశిష్ట కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆచరించిన ఆశయాలను అందరం కొనసాగించాలని అన్నారు.బాలికా విద్యను ప్రోత్సహిస్తూ మహిళలు చదువుకున్నట్లయితే కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందని, సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో మహిళల సమానత్వం కొరకు కృషి చేశారని తెలిపారు.ఆ కాలంలో బాలికా విద్య కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి దేశంలోనే మొట్టమొదటి ఉ పాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారని తెలిపారు.అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి,సమాజంలో సమాన స్థానం అందించేందుకు తమ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.కుల వివక్ష,అసమానతలను అంతం చేయాలని ఆనాడే నిర్ణయించుకుని పోరాటాలు చేశారని తెలిపారు.మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి సన్మార్గంలో నడిచేలా అందరం సమిష్టిగా కృషి చేయాలని,మహాత్మా జ్యోతిభాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కుల సంఘాల ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం





- దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం
- ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం
- స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ (సీతక్క)

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం అన్నారు, శుక్రవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు, ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు, కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు,శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు,ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు,కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు,అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నేతకాని సంఘం ఆధ్వర్యంలో మేజర్ మీనాక్షికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఆకుదారి మీనాక్షి గ్రేస్ భారత సైన్యంలో కెప్టెన్ నుండి మేజర్ పదవికి పదోన్నతి పొందడం గర్వకారణమని నేతకాని రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు లు తెలిపారు.శు క్రవారం ఆమె స్వగృహంలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఆమెను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, నేతకాని జాతి బిడ్డకు దక్కిన గౌరవానికి,గ్రామస్థాయి నుంచి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేజర్ మీనాక్షి గ్రేస్ కుటుంబ సభ్యులు, సంఘం నాయకులు అనపర్తి యువరాజ్, కొండగొర్ల శ్రీనివాస్, దుర్గం లింగన్న, జుమ్మిడి లక్ష్మీ, జాడి లక్ష్మీ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-04-2025



# మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు వివిధ సంక్షేమ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి బాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి భాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి,వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు. కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి విజయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, కుల సంఘాల నాయకులు కామా సంజీవరావు, కిషన్ నాయక్ బోడ లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, సాయికుమార్, పిండ్రాల రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భారతీయ సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వరరావు,పట్టణ అదరపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ లు తెలిపారు.పట్టణ జాతీయ సంక్షేమ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు.సందర్భంగా పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాల,మార్కెట్లో పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా,ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నీలకంఠేశ్వరరావు,పట్టథ సెకండ్ ఎస్ఐ నూనె శ్రీనివాస్ లు హాజరై, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి,కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం సుమారు 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం మాట్లాడుతూ,మహాత్మా జ్యోతిరావు పూలే కు భారతరత్న బిరుదు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలేకు ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించి,అనంతరం కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ,అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన కులాలకు విద్యను అందించడానికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ఆ మహనీయుడు అందించిన విద్యతోనే యువత జీవితాలు మారతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బియ్యపు రవికిరణ్, సోత్కు ఉదయ్,రామసాని సురేందర్,ఒజ్జ గణేష్,నేరువట్ల సుజిత్,సాదుల చింటూ, అన్వేష్,రాజేష్,మహేందర్,కిరణ్, అశ్రాఫ్, సతీష్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావులకు పూలే స్ఫూర్తి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహాత్మ జ్యోతిరావు పూలే ఎందరో మహానుభావులకు స్ఫూర్తి అని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది డాక్టర్ రాజలింగు మోతె తెలిపారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజలింగు మోతె మాట్లాడాతూ, దేశ పురోభివృద్ధికి ప్రతిబంధకాలు అయిన అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, నిచ్చెనమెట్ల కులవ్యవస్థ రూపుమాపడానికి, అసమానతలు లేని సమాజాన్ని రెండు వందల సంవత్సరాల కిందట మహాత్మా జ్యోతిరావు పూలే ఆకాంక్షించారన్నారు. సామాజిక న్యాయం, విద్య, సమానత్వంకోసం చివరి దాకా పూలే పోరాడారని తెలిపారు.దేశంలో అసమానతలు లేని సమాజం వచ్చినప్పుడు, రాజకీయ ప్రాతినిధ్యం లేని కులాలు అందలమెక్కినప్పుడు, ఆయన పోరాటానికి సార్థకత ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారులు శ్రీ తీర్థ, సాయి ధరమ్ తేజ్, హిమదీక్షిత్, శివ, కపిల్ లు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశానికి విజ్ఞాన దారులు వేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి నిజమైన నివాళులు అని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు అబ్బోజు రమణ లు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, విమల రణదీవే ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు అబ్బోజు రమణ లు ముఖ్య అతిథులుగా హాజరై, మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల రాజలింగు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, నాయకులు చల్లూరి దేవదాస్, రాజేంద్రప్రసాద్, పాయిరాల రాములు, మెడపట్ల నర్సయ్య, సంగి పోషం, చిన్న రాజం, భూమయ్య, రవి, లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా పూలేకు నిజమైన నివాళి

**ఏరియా జిఎం జి దేవేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మహాత్మా జ్యోతిరావ్ పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, 150 సంవత్సరాలకు పూర్వమే శ్రీ జ్యోతిరావ్ పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి పూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ ఆఫ్ ది ఫంక్షన్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కన్వీనర్ ఆఫ్ ది ప్రోగ్రాం, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఈ అండ్ ఎం ఎంజిఎం వై వెంకటరమణ, సివిల్ ఎస్ఈ బి రాము, బీసీ లైసెన్ అధికారి, అడిషనల్ మేనేజర్ ఎండి ముస్తఫా, అడిషనల్ మేనేజర్, బిసి సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు పి రాజు, అడిషనల్ మేనేజర్, బిసి సంఘం ఏరియా కార్యదర్శి పి శ్రీధర్ గౌడ్, ఉద్యోగులు,

## భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఏరియాలోని కాసీపేట గని మేనేజర్ భూ శంకరయ్య తెలిపారు. శుక్రవారం మహాత్మా పూలే జయంతి 198వ జయంతి వేడుకలను గని ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబాపూలే ఆధునిక భారతీయ నవయుగ వైతాళికుడని, వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన మాలికులంలో జన్మించి, దేశానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని కొనియాడారు. ఎందరో పూలే నుండి స్ఫూర్తి పొంది సంఘసంస్కరణలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ దాగం మల్లేష్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనుకుల తిరుపతి, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు దాసరి సుదర్శన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పార్వతీ సురేష్, అరుణ్, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి బైరి శంకర్, నాయకులు సోల్లంకి శ్రీనివాస్, రాజేందర్, అరుముళ్ల కృష్ణ, బల్లం శ్రీనివాస్, అశోక్, సంపత్, పిట్టల శివకుమార్, గని డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, అండర్ మేనేజర్లు దిలీప్, సుమన్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అసోసియేషన్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మనువాదంపై పోరాడడమే పూలేకు నిజమైన నివాళి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మనువాదంపై పోరాటాలు చేయడమే మహాత్మా జ్యోతిరావు పూలేకు అర్పించే నిజమైన నివాళి అని, మహనీయుల మాసమైన ఏప్రిల్ నెలలో కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కేమోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల వివక్ష, అంటరానితనం మన దేశంలోనే ఉన్నదని, వేల సంవత్సరాలుగా కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక, ఆర్థిక దోపిడీ కొనసాగిన దానికి వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారులని పూలే దంపతులను కొనియాడారు. పూలే స్ఫూర్తితో సామాజిక, కుల అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాజేశం, రాందాస్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కే ప్రేమ్ కుమార్, నాయకులు దుర్గం రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 20 నుండి ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షలు

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ఏప్రిల్ 20 నుండి 26 వరకు ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్ బి హెచ్ వి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల-చెన్నూరు రోడ్, బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-బజార్ ఏరియా లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

## వరకట్న వేధింపు నిందితులను కఠినంగా శిక్షించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని హాజీపూర్ మండలం గొల్లపల్లి మండలంలో ఇటీవల నవవధువు కంది శృతి అదనపు వరకట్నం కోసం భర్త, అత్త మామ చేతిలో హత్యకు గురైందని,వరకట్న వేధింపు నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు.శుక్రవారం వారు గొల్లపల్లి గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వివరాలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం సంకె రవి మాట్లాడుతూ,జిల్లాలో వరకట్న వేధింపులు,హత్యలు కొన సాగుతున్న ప్రభుత్వం,అధికారులు కంటి తుడుపు చర్యల మూలంగా వరకట్నం కోసం మహిళను వేధించే పిశాచాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరో మహిళ వరకట్న దాహానికి బలికాకుండా అధికారులు, ప్రభుత్వం నిందితులను తప్పించు కోకుండా,కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుమాస శ్రీనివాస్, దాసరి రాజేశ్వరి,దుంపల రంజిత్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు పాయిరాల రాములు పాల్గొన్నారు.

## 4లోగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఏప్రిల్ 14 లోగా భారత రాజ్యాంగ నిర్మాత డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో కొనసాగుతున్న డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా, బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా, బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటు పనులు వేగవంతం చేసి ఈ నెల 14వ తేదీన ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com




# గ్రామపంచాయతీల పరిధిలో సంక్షేమాభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని గ్రామపంచాయతీల పరిధిలోని చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమం కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పని చేసి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇన్చార్జ్ జిల్లా సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ పురుషోత్తం లతో కలిసి డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిడిపిఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,టిబి ముక్త్ గ్రామ పంచాయతీలుగా తీర్చిది ద్దేందుకు పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేయాలని,2025 సంవత్సరం పూర్తి అయ్యేలోగా క్షయ వ్యాధిరహిత గ్రామపంచాయతీలుగా మార్చాలని తెలిపారు.క్షయ వ్యాధిని గుర్తించేందుకు చెస్ట్ ఎక్స్-రే గుర్తించడం జరుగుతుందని, 6 నెలలు అంతకు మించి క్రమంగా తప్పకుండా వైద్య సేవలు అందించి నియంత్రించ వచ్చని, వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. క్షయ వ్యాది ,గ్రస్తులకు పోషణ మద్దతు క్రింద నెలకు 1000 రూపాయలు అందించడం జరుగుతుందని, ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాప్తి చెందే ఈ వ్యాధికి తగు జాగ్రత్తలు పాటించి నిర్మూలించే విధంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీ వరకు కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 15, 16 తేదీలలో ప్రతి గ్రామపంచాయతీలో 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లల



బరువు, ఎత్తు, ఎదుగుదులపై పంచాయతీ కార్యదర్శులు పరీక్షించాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలలో అనాథలు, తల్లి, తండ్రి ఒక్కరు ఉన్న పిల్లలను గుర్తించి వారి పూర్తి వివరాలను సేకరించాలని, పాఠశాలలకు వచ్చే 6-18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులలో మూగ, చెవుడు, అంధులు, అంగ వైకల్యం, మానసిక దివ్యాంగులను గుర్తించి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో 0-5 తరగతుల వరకు ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిల్లలు, బిఈడి, డిఈడి, వాలంటీర్లను గుర్తించి వారి సహాయంతో వేసవిలో రోజుకు 2 గంటల సేపు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా పిల్లల పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. రేషన్ కార్డు పరిశీలన యాప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయల లోపు వార్షిక ఆదాయంతో పాటు ఇతర అర్హతలు గల వారిని గుర్తించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏప్రిల్ 30వ తేదీలోగా అర్హత గల వారిని గుర్తించాలని, ఎంపికైన వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి అయినందున గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తినట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఇందు కొరకు ప్రతి మండల ప్రత్యేక అధికారి వద్ద 5 లక్షల రూపాయల నిధులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మే 25వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇంకుడు గుంతలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ తెగల జనాభా గల ప్రాంతాలను గుర్తించి అటవీశాఖ అధికారుల సమన్వయంతో అటవీ ప్రాంతాలు, పోడు భూములలో వెదురు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని, ఫించన్ దారుల జాబితాలో వలసదారులు, మరణించిన వారిని గుర్తించి ప్రతి నెల 20వ తేదీలోగా మరణించిన వారి వివరాలు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అందించాలని, తద్వారా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, స్పౌజ్ ఫించన్ లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీల వారిగా అభివృద్ధి పనుల పురోగతి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివి

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బహుజనుల సంక్షేమానికై ఆకాంక్షించిన మహానేత, దేశ విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మ జ్యోతిరావు బాపులే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, పూలే వంటి ఎందరో మహనీయుల దయవల్ల నేడు ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం లభిస్తుందని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ బాగా చదువుకొని ఉన్నత విద్యాభివృద్ధికి ఎవరికివారు కృషి చేసుకోవాలని సూచించారు. తద్వారా ఉజ్వల భవిష్యత్తు లభించి బతుకు బాగుంటుందని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి బాగా చదివి పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకురి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 కోఆర్డినేటర్లు రేష్మ, గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జ్యోతిబా పూలే స్ఫూర్తితో పోరాడాలి




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జ్యోతిబా పూలే పోరాటస్ఫూర్తితో పోరాడాలని పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్లో నిజామాబాద్ పి డి ఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటిసారిగా స్త్రీ విద్యను ప్రోత్సహించి తన భార్య అయిన సావిత్రి బాయి పూలేకు విద్య నేర్పించి సమాజంలో ఆదర్శప్రాయుడిగా నిలిచాడని, ఈ దేశంలో నిచ్చెనమెట్ల వ్యవస్థగా ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ప్రశ్నించడం నేర్పించారని, అనేక పుస్తకల సాహిత్యాన్ని బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అందించాడని, ఆయన స్ఫూర్తితో ఈ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, సహాయ కార్యదర్శులు ప్రిన్స్, దేవిక, జిల్లా కమిటీ సభ్యులు మనోజ్, నిఖిల్, రవీందర్, సాయినాథ్, నగర నాయకులు సాయికిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలకు విద్య నేర్పించడానికి పూలే జీవితాన్ని అంకితం చేశారు



- సమాజంలో అసమానతలను, మూఢ నమ్మకాలను రూపుమాపడానికి పోరాటం
- భార్య సావిత్రి భాయ్ కి విద్య నేర్పిచి పూణేలో మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు
- రాముని వెంట సీతలా పూలే వెంట సావిత్రి భాయ్ తోడుండి దేశానికి మొదటి పంతులమ్మ అయ్యారు
- సమాజం, యువత వారి ఆశయ సాధనలో నడుచుకోవాల్సిన అవసరం ఉంది
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్య నేర్పించడానికి మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాన్ని అంకితం చేసారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మహాత్మా జ్యోతి రావ్ పూలె 199వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినాయక నగర్ విగ్రహాల పార్క్ వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా పూలె విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మహాత్మా జ్యోతి రావ్ పూలె సామజిక తత్త్వవేతగా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులని కొనియాడారు. మన దేశ ప్రగతి యాత్రలో వెనుకబడటానికి, వందల సంవత్సరాలు విదేశీయుల పాలనలో మ్రగ్గడానికి, మూఢచారాలు ప్రబలడానికి కారణం ప్రజల్లో జ్ఞానం లేకపోవడమే అని గుర్తించి సమాజంలో అందరిని విద్యావంతులను చేయాలనే విషయంలో శ్రద్ధ వహించకపోవడమేనన్న విషయాన్నీ గ్రహించి జ్యోతిరావు పులే తన జీవితం అంత బడుగు బలహీన వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్య నేర్పించడానికి జీవితాన్ని అంకితం చేసారన్నారు. సత్యశోదక్ సమాజ్ ద్వారా సమాజంలో అసమానతలను, మూఢ నమ్మకాలను రూపుమాపడానికి పోరాటం చేసారన్నారు. జ్ఞానం లేకుంటే గౌరవం లభించదని, శిక్షణ లేకుంటే సమాజంలో సంస్కరణ సాధ్యం కాదని, స్త్రీలకు విద్య అందించాలన్న సంకల్పంతో మొదట తన భార్య సావిత్రిభాయ్ విద్య నేర్పిచి పూణేలో మొదటిసారిగా బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించారని తెలియజేసారు. ఆంగ్ల ప్రభుత్వం పేదప్రజల కొరకు ఉచితంగా చదువు చెప్పించే ఏర్పాటు చేసి వారి అజ్ఞానాన్ని, పేదరికాన్ని తొలగించి, ప్రజలను సుఖంగా, సంతృప్తిగా జీవించేటట్లు చూసుకోవడం ప్రభుత్వం బాధ్యత అని, బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిన మహనీయులు పులే అని అన్నారు. పూలే దంపతులు ఇరువురు సమాజంలో అసమానతలు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాటం చేస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు గర్భిణీలకు అండగా, అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న మహనీయులు పులే దంపతులు అన్నారు. సమాజం ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న, సంఘ బహిష్కరణలు చేసినా చివరికి తండ్రి సైతం ఇంటి నుంచి వెళ్లగొట్టినా వనవాసనికి రాముని వెంట సీతలా పూలే వెంట సావిత్రి భాయ్ భర్త లక్షసాధనలో తోడుండి ఈ దేశానికి మొదటి పంతులమ్మ అయ్యి వారి జీవితాన్ని పూర్తిగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సమానత్వం కోసం పాటుపడటం జరిగిందన్నారు. నేటి సమాజం, యువత వారి ఆశయ సాధనలో నడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- **రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై పోలీస్ సిబ్బంది తక్షణమే స్పందించి,చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపిఎస్, డిఐజి తెలిపారు శుక్రవారం ఆయన జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు సంబంధించి ఇలాంటి ఫిర్యాదులు వస్తాయని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్,ఐపీఎస్,బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్,బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జ లూద్దీన్,తాండూరు సిఐ కుమారస్వామి,బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్లు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్కరూ మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని, ముందుకు సాగాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి గ్రీన్ పార్క్ ఎదుట శుక్రవారం నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాంతం సమాజం కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారని, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకుపోవాలంటే కేవలం చదువుతూనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదివి, జీవితంలో బాగుపడినప్పుడే వారికి నిజమైన నివాళులు అని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వరరావు మాట్లాడుతూ, బీసీలు ఐక్యంగా ఉండాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ కుమార్ ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సింగరేణి అధికారులు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.


# బిఎస్పీ ఆద్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిఎస్పీ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగాం శ్రీనివాస్ అధ్యక్షతన పోచమ్మ గడ్డ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వద్ద గల మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ హాజరై,మాట్లాడుతూ,మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘసంస్కర్త, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడని,విద్య యొక్క ప్రాముఖ్యతను తెలిపిన మహాత్ముడు అని కొనియాడారు.బిఎస్పీ నాయకులు గాజుల శంకర్,సతారపు నారాయణ,దుర్గం శివకుమార్ లు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ అసోసియేషన్లో ఘనంగా పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి గని ఆవరణంలో శుక్రవారం బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నూతన జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ పూలే సేవలు, ఆయన సమాజ హితానికి ఆయన చేసిన కృషి, ఆయన జీవిత చరిత్ర,బిసి సంఘం ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీ లైసెన్సింగ్ అధికారిని నియమించడం, పూలే జయంతి వేడుకలకు నిధులు మంజూరు చేసినందుకు సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఏరియా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొట్టే రమేష్ లను బీసీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఓసిపి మేనేజర్ రామరాజు, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, అధికారులు, యూనియన్ ప్రతినిధులు రాజేష్ కుమార్ యాదవ్, ఆంజనేయులు, నూనె సాంబయ్య, జి యుగేందర్, దొనికెల రమేష్, కన్నవేని శ్రీనివాస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు పులి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-04-2025


# సాంఘిక బహిష్కరణలు విధిస్తే కఠిన చర్యలు





- వీడీసీ ముసుగులో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పూనుకుంటే ఎంతమాత్రం ఉపేక్షించబోము
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట సాంఘిక బహిష్కరణలు విధిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వీ.డీ.సీలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పూలే జయంతి వేదిక ద్వారా స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అధికారికంగా పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి వీ.డీ.సీలు కృషి కొనసాగిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదని, అందుకు భిన్నంగా వీడీసీ ముసుగులో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పూనుకుంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. సాంఘిక బహిష్కరణ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ తో ఒకటి రెండు రోజుల్లోనే చర్చించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టేలా చూస్తామని అన్నారు. సాంఘిక బహిష్కరణలు వంటి రుగ్మతలకు వ్యతిరేకంగా వివిధ సంఘాలు కూడా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఇంకనూ అక్కడక్కడ నెలకొని ఉన్న వివక్షతను రూపుమాపేందుకు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి అందించే ఈ.డబ్ల్యూ.సీ పత్రాలను సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు చేసేలా ఆర్డీఓలు, తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం విషయంలో నెలకొని ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలిగేలా ప్రత్యేక చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహాత్మా పూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్, రవీందర్, బంగారు సాయిలు, రాజేశ్వర్, బుస్సాపూర్ శంకర్, పెద్ది రాములు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో త్వరలో మెగా రక్తదాన శిబిరం

## వెల్లడించిన జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్

## స్వచ్ఛందంగా రక్తదానం చేసిన జిల్లా టీఎన్జీవోస్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




తల సేమియా బాధితుల కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు టిఎన్జీవో అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ వెల్లడించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని,హైదరాబాద్ లోని నాంపల్లిలో గల గృహకల్ప కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సభాపతి గడ్డం ప్రసాద్ విచ్చేసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం సభాపతి మాట్లాడుతూ.ఉద్యోగుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ఉద్యోగుల హక్కుల సాధనకై పోరాటం చేస్తూనే సమాజ హితం కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుల్లో ఒకరైన బాబాసాహెబ్ ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ తల సేమియా బాధితులకు నిరంతరం రక్త మార్పిడి అత్యవసరమైనందున దానికి అనుగుణంగా తల సేమియా బాధితుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రాణదాతలను అభినందించి ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. తల సేమియా బాధితుల కొరకు ఏర్పాటు చేసిన ఈ మెగా రక్తదాన శిబిరంలో అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన ప్రతి ఉద్యోగిని అభినందించి టిఎన్జిఎస్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ హాజరై జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని వేదికపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహానుభావుల చిత్ర పటాలకు పూలమాలవేసి,ఘనమైన నివాళులర్పించి, స్మరించుకున్నరు. అనంతరం మాట్లాడుతూ .ప్రతి ఆరు నెలలకు ఒకసారి అందరం రక్తదానం చేయవలసిందిగా తెలియజేస్తూ రక్తమే ప్రాణంగా ఉన్న తల సేమియా బాధితులను రక్షిద్దామని,దీనికి అందరి సహాయ సహ కారాలు అందజేయాలని కోరుతూ త్వరలో నిజామాబాద్ టిఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి,భీంగల్ యూనిట్ అధ్యక్షుడు సృజన్ కుమార్ హాజరై రక్తదానం చేశారు

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

## పాల్గొన్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా,రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి,జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.సామాజిక రుగ్మతలను,దురాచారాలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే, విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలన్నదే పూలే అభిమతం అని, ఆ దిశగా తుది వరకు తన కృషిని కొనసాగించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో పయనిస్తూ, పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర గురించి, వారు సమాజ అసమానతలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల గురించి తెలుసుకోవాలని సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అధికారకంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. పరస్పర సమన్వయంతో మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని ఆయా సంఘాల ప్రతినిధులకు సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లవేళలా చొరవ చూపుతామని, ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

# షెడల్డ్ కులాల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్ మండలం మామిడి పల్లి గ్రామం, షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం మామిడిపల్లి శాఖ ఆధ్వర్యంలో,స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ లో.జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి,ఆయన జయంతిని ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భంగా మామిడిపల్లి శాఖ షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సంఘం అధ్యక్షులు దుద్దు శేఖర్ మాట్లాడుతూ,మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడ,సమసమాజ స్థాపనలో బావిత రాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన దీనజన.బాందావుడని అన్నారు సమాజంలో బలంగా మూఢ నమ్మకాలను,కుల వ్యవస్థను నిర్మూలించడంకొరకు 1873 లో పూలే సత్యశోద్ సంస్థను స్థాపించారని అన్నారు.కార్యక్రమం లో ఈయనతోపాటు కార్యదర్శులు డిసి గంగాధర్,గౌరవ అధ్య క్షులు బండారి రాములు,దయ్యాల కర్రెన్న,కోశాధికారి భూపతి,ఎర్రన్న, సంఘం పెండ అనీల్,పెండ స్వామి,కూన రాజేశ్వర్ భూపతి,వినోద్ కుమార్,తలారీ బుర్రన్న పాల్గొన్నారు.

# జిల్లా జడ్జ్ సునీత కుంచాల చేతుల మీదుగా లేబర్ కార్డులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా సెక్స్ వర్కర్లకు లేబర్ కార్డులను అందజేశారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ద్వారా 13 మంది మహిళా సెక్స్ వర్కర్లకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ యోహాన్, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, స్నేహ టిఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, జి ఎన్ ఎమ్ మౌనిక, కౌన్సిలర్ అన్విత, హెచ్ఆర్జీలు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల ఐ డి ఓ సి లో జరిగిన ఓ కార్యక్రమంలో 8 మంది మహిళా సెక్స్ వర్కర్లకు కుట్టు మిషన్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ఎడపల్లి మండల కేంద్రంలో ఘనంగా పూలే జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిభా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దల్లాసురేశ్ మాట్లాడుతూ... సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని మానవతావాది ఓగొప్ప ఆలోచనాపరుడని, కులాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. అంటరానితనం, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారన్నారు.మహిళల సాధికారత కోసం కృషి చేశారని పేర్కొన్నారు.సమాజానికి ఆయన చేసిన సేవలను ఆయన జయంతి సందర్భంగా స్మరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుద్ద పోశెట్టి,సరిదాస్,గంగాధర్, తదితరులు ఉన్నారు.

# జ్యోతిభా పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలి

## బిసిటియు జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జ్యోతిభా పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలని బిసిటియు జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్ ప్రతిపాదించారు. మహాత్మా జ్యోతి భా పూలే 199వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిభా పూలే ప్రముఖ సంఘ సంస్కర్త, బహుజనుల వెనుకబాటుకు విద్య లేకపోవడమే అని గ్రహించి 180 సంవత్సరాల క్రితమే మొట్టమొదట అనేక పాఠశాలలు స్థాపించి విద్య ను అందించిన ఘనత జ్యోతిభా పూలే దంపతులకు దక్కుతుందని, ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు రమేష్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదువరులకు ఆశీర్వచనాలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నూతన వదు వరుల కు మండల పరిధిలో బస్వాపురం గ్రామం లో కన్నెబోయిన శ్రీనివాస రావు ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె నిచ్చ తార్థ కార్యక్రమం లో పాల్గొని నూతన వదువరుల లను ఆశ్విర్యా దించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సాయ్ స్పోర్ట్స్ హాస్టల్ కబడ్డీకి భానోత్ సురేష్ ఎంపిక

## ఆర్థిక సాహాయం అందజేసి ప్రోత్సహించిన జిల్లా సంఘం బాధ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆఫ్ ఇండియా కబడ్డీ హాస్టల్ కు నిజామాబాద్ జిల్లాకు చెందిన బానోత్ సురేష్ ఎందుకయ్యారు. నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి తాండకు చెందిన బానోతు సురేష్ హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా కబడ్డీకి ఎంపికైనట్లు నిజామాబాద్ జిల్లా కబడ్డి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య, గంగాధర్ రెడ్డి తెలిపారు.ఎంపికైన క్రీడాకారుడికి అధ్యక్షుడు రూ.5000లు నగదు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్లు వెంటనే సమర్పించండి

## అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు గత సంవత్సరం 2024 నవంబర్ నుంచి ఈ సంవత్సరం 2025 మార్చి వరకు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని వారు ఇంకా నిజామాబాద్ జిల్లాలో 1000 మందికి పైగా ఉన్నారని, వివిధ కారణాల మూలంగా వారి లైఫ్ సర్టిఫికెట్లు అప్డేట్ కాలేదని వారు వెంటనే టీ యాప్ ఫోలియో ఆన్లైన్లో వెంటనే సమర్పించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు తెలిపారు. వారు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించనట్లయితే ఏప్రియల్ నుంచి వారి పెన్షన్ నిలిపి వేయబడుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 85 సంవత్సరాలు దాటిన పెన్షనర్లు వీడియో కాల్ ద్వారా లేదా ప్రత్యక్షంగా నైనా ట్రెజరీ అధికారులను కలిసి లైఫ్ సర్టిఫికెట్ను అప్డేట్ చేసుకోవాలని ఆయన కోరారు.

TIMES OF VARTHA (12-04-2025)MA_times of varha main (13-2).qxd 4/12/2025 6:27 AM Page 6



# ఉమ్మడి జిల్లాల్లో ఆసుపత్రుల అభివృద్ధికి రూ.85 కోట్లు మంజూరు

**జిజిహెచ్ కు 2 అదనపు లిఫ్టులు, డ్రైనేజీ, త్రాగునీటి సౌకర్యాల పునరుద్ధరణ**

**కామారెడ్డికి వారంలోగా సిటీ స్కాన్, ఇతర సౌకర్యాలు**

**షబ్బీర్ అలీ ప్రతిపాదనతో మంజూరు పత్రం అందజేసిన**

**మంత్రి దామోదర రాజనర్సింహ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని జిల్లా ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరైన ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనరసింహ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం తర్వాత ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో షబ్బీర్ అలీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల ప్రస్తుత పరిస్థితిలతో సహా ముఖ్యమైన సమస్యలను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించారు. ఇందులో భాగంగా నిజామాబాద్‌లోని 750 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే ఒక ఫంక్షనల్ లిఫ్ట్ ఉందని, రోగుల సేవలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన ఎత్తి చూపారు. వేగంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనారసింహ ఆసుపత్రికి రెండు అదనపు లిఫ్టులను మంజూరు చేశారు. డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాల మెరుగుదలలతో సహా సమగ్ర పునరుద్ధరణ, అప్‌గ్రేడేషన్ పనులను కూడా ఆయన ఆమోదించారు. జిల్లాలో ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, సిబ్బంది మరియు ఇతర నిత్యావసర అవసరాల కోసం మొత్తం రూ.63 కోట్లు మంజూరు చేయబడిందన్నారు. అదేవిధంగా కామరెడ్డిలోని 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్ సౌకర్యం లేదని షబ్బీర్ అలీ మంత్రికి తెలియజేశారు. ప్రాథమిక రోగనిర్ధారణ మౌలిక సదుపాయాలు లేకపోవడంతో దిగ్భ్రాంతికి గురైన మంత్రి, వారంలోగా సిటి స్కాన్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అత్యవసర సంరక్షణ అవసరాలను తీర్చడానికి అతను కొత్త ట్రామా సెంటర్‌ను కూడా మంజూరు చేశాడు. కామారెడ్డి జిల్లాలోని దోమకొండలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుంచి 50 పడకల సౌకర్యంగా మార్చడానికి ప్రభుత్వం ఆమోదించింది. ఏప్రిల్ 8, 2025న



హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నెం. 137 ప్రకారం, సివిల్ పనులు, పరికరాల కోసం రూ. 22 కోట్లు మంజూరు చేయబడ్డాయి. టీవీవీపీకి సహాయ పథకం కింద నిధులు డ్రా చేయబడతాయని, ఆర్థిక శాఖ నుండి సమ్మతితో ఆర్డర్ జారీ చేయబడిందన్నారు. ఆరోగ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జె. చోంగ్తు ఈ పరిణామాలను ధృవీకరించి తక్షణ అమలు కోసం తెలంగాణ వైద్య విద్యా పరిషత్ (టీవీవీపీ), తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లకు అవసరమైన సూచనలు జారీ చేశారు. కొత్తగా మంజూరైన సౌకర్యాలను ప్రారంభించి రాబోయే పనులకు శంకుస్థాపన చేసేందుకు ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనరసింహ స్వయంగా త్వరలో జిల్లాలను సందర్శిస్తారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. గ్రామీణ సెమీ-అర్బన్ ప్రాంతాలలో పబ్లిక్ హెల్త్‌కేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతకు ఇది స్పష్టమైన ప్రతిబింబం అని ఆయన అన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ నరేందర్ కుమార్ (మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్), వేముల థామస్ (అదనపు డైరెక్టర్, డి ఎం ఈ), భోర[illegible]డే హేమంత్ సహాదేరావు (ఎండీ, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి ), డాక్టర్ బీ. రవీందర్ నాయక్ (డైరెక్టర్, పబ్లిక్ ఆరోగ్యం), డాక్టర్ ఫరీదా బేగం (సూపరింటెండెంట్, కమరెడ్డి జి జి హెచ్ ), డాక్టర్ వి. శివ ప్రసాద్ (ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల,(కామారెడ్డి), డాక్టర్ శ్రీనివాస్ (సూపరింటెండెంట్, జిజిహెచ్ నిజామాబాద్), డాక్టర్ శివ ప్రసాద్ (ప్రిన్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్) తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోచారం అంగన్వాడీలో పోషణ్ పక్షోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

'పోషన్ పక్షోత్సవాల్లో భాగంగా 'ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. పోషకాహార లోపం వల్ల చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు కలిగే నష్టాలపై ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ రాణి అవగాహన కల్పించారు. ఈనెల8వ తేదీన మొదలై 22వ తేదీ వరకు పోషణ పక్షోత్సవాల కార్యక్రమాలు కొనసాగానున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఏప్రిల్ 8వ తేదీన ప్రారంభమైన పోషణ పక్షోత్సవాల్లో భాగంగా 15 రోజుల పాటు కొనసాగే వివిధ కార్యక్రమాలలో ప్రతి గ్రామాలోని ఇంటింటికి వెళ్లి పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలపై మహిళలకు అవగాహన కల్పించి వారిని చైతన్యపరచడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గర్భిణీ మహిళల్లో, బాలింతల్లో ఐరన్ మరియు కాల్షియమ్ లోపాల వల్ల కలిగే అనర్థాలు, ఆకుకూరల ప్రాముఖ్యత మరియు సమతుల్య పోషక ఆహారం తీసుకోవడంతో కలిగే లాభాలపై వారికి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గర్భిణీ మహిళలు చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జి జి కాలేజీలో ఎన్సిసి క్యాడెట్లకు ఫేర్వెల్ పార్టీ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఎన్.సి.సి. క్యాడెట్లు తమ సీనియర్ క్యాడెట్లకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి ఎన్సిసి విభాగం ప్రాముఖ్యతను కొనియాడుతూ., ఈ సంవత్సరం కళాశాల నుంచి రిపబ్లిక్ డే పెరేడ్, తల సైనిక్ క్యాంపు, లోకల్ ఆర్ డి సి క్యాంపు చేసిన క్రెడిట్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, 12 తెలంగాణ బెటాలియన్ అధికారులు, పి ఐ స్టాఫ్, అకడామిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ. గంగాధర్, అంబేద్కర్ అధ్యయన కేంద్రం సమన్వయకర్త కె. రంజిత, కామర్స్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ వినయ్ కుమార్, చరిత్ర విభాగాధిపతి రమేష్ గౌడ్, కార్యాలయ సూపర్డెంట్ ఉదయ భాస్కర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనది

**రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ ఈరవత్రి ముందుగా పూలే కృషిని కొనియాడారు. అనంతరం మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల క్రితం అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు. పూలే ఆశయాలు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, 57 వేల ఉద్యోగ నియామకాలు జరిపిందని, హాస్టల్ విద్యార్థులకు గణనీయంగా డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, యువత స్వయం ఉపాధి కోసం పెద్ద ఎత్తున రాయితీతో కూడిన రుణాలు అందించి వారు ఎంపిక చేసుకునే యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. పూలే వంటి మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్,రవీందర్, బంగారు సాయిలు, రాజేశ్వర్, బుస్సాపూర్ శంకర్, పెద్ది రాములు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన విద్యుత్ మరమ్మత్తుల పనులు..




టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ గాలివానకు భారీ చెట్లు,విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్ఫార్మర్లు నేలకూలాయి. గాలివాన కారణంగా మండలంలోని ఎమ్మెస్సీఫారం, మంగళ్పహాడ్ గ్రామాల్లో స్థంబాలు పడిపోవడంతో గురువారం నుండి విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. దీంతో గ్రామాలలో అంధకారం నెలకొంది. అయితే విద్యుత్ అధికారులు గురువారం రాత్రి నుండి యుద్ధ ప్రాతిపదికనా మరమ్మత్తుల పనులు ప్రారంభించారు. నూతన స్తంబాలు వేసి విద్యుత్ సరఫరాను శుక్రవారం రాత్రి వరకు పునఃరుద్ధరించనున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు.

## పూలేకు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్





**నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో గ్రామ చలో అభియాన్ కార్యక్రమం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి నల్లవెల్లి గ్రామంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా దినేష్ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన దళిత, బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లవెల్లి గ్రామంలో దళిత వాడలను సందర్శించి నరేంద్ర మోదీ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ చిత్రపటానికి పార్లమెంట్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ పుట్టి, పెరిగి, నివసించిన, చదువుకున్న ప్రాంతాలను పంచతీర్థాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజం కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నరు. అదేవిధంగా గన్నారం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ గర్భిణీ స్త్రీలతో, వైద్య సిబ్బందితో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం, టీకాల లభ్యత, అమలు పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ వంద ఫీట్ల రోడ్డులోగల పూలే వనంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, జాతీయ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.రేవంత్, టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల రాజు, పాక సురేష్, చతుర్వేదం, సంఘ నాయకులు మహాత్మ జ్యోతిబా పూలేకు పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. పూలే ఆశయాల సాధనకు కృషి చేస్తామని నినాదాలు చేశారు. హైదరాబాద్ లో పూలే విగ్రహ ప్రతిష్టాపనకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని కొనియాడారు. పూలే జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ అద్దె భవనంలో కొనసాగుతున్నందున, వెంటనే అధునాతన వసతులతో స్వంత భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాణాకలాన్ లో ప్రారంభించిన ముందస్తు బడిబాట




టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేపట్టారు. గ్రామంలో బడి ఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారని గుర్తించి వారి వారి ఇండల్లోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల జరిగే లాభాలు, విద్యార్థులకు ప్రభుత్వ నుంచి వచ్చే సదుపాయాలను గురించి పాఠశాల ఉపాధ్యాయ బృందం వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత భోజన సౌకర్యంతో పాటు పాఠ్యపుస్తకాలను, దుస్తులను అందజేస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించారని, ఇట్టి అవకాశాలను గ్రామస్తులు వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ పాఠశాలలను వెళ్లకుండా విద్యా ర్థులను ప్రభుత్వ పాఠశాల వైపు మళ్లించి పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన కొనసాగుతుందని, మంచి ప్రతిభగల ఉపాధ్యా యులు తమ పాఠశాలలో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తరహాలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జోతిబా ఫూలే జయంతి సందర్భంగా ఫూలే విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోయే జనగణనతో పాటు కుల గణన నిర్వహించి అసెంబ్లీ పార్లమెంట్ లాంటి చట్టసభల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాను కూడా బిసినే అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 11 సంవత్సరాల పదవి కాలంలో దేశ జనాభాలో దాదాపు 60% ఉన్న బిసిలకు చేసింది ఏమిలేదన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వానికి బిసిలపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన స్థానిక సంస్థలకు 42% రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు డి. సంజీవ్, బిఎల్ టీయూ నిజామాబాద్ నగర అధ్యక్షుడు అనిల్ కుమార్, బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు ఆర్. నర్సింహులు, జన్నెపల్లి సత్యనారాయణ, నగర కమిటి నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఫలితాలు, నైపుణ్యాల ఆధారంగా గొప్ప అవకాశాలు వస్తాయి





## గిరిరాజ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రామ్మోహన్ రెడ్డి

## ఘనంగా కామర్స్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజు ప్రభుత్వ కళాశాలలో ఘనంగా కామర్స్ విద్యార్థులు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించి సమాజంలోని అన్ని రంగాలలో అవకాశాలు మీకు అందుబాటులో ఉన్నాయని, మంచి ఫలితాలను, నైపుణ్యాల ఆధారంగా గొప్ప అవకాశాలు వస్తాయని, ఆ దిశగా కష్టపడాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం చదువుతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. బి.బి.ఏ విభాగాధిపతి రంజిత మాట్లాడుతూ కళాశాలలో అధిక సంఖ్య విద్యార్థులు చేరే కోర్స్ కామర్స్ విభాగం అని కొనియాడారు. ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ ప్రపంచమే కామర్స్, మేనేజ్మెంట్ రంగంలో దూసుకుపోతోందని, కామర్స్ విద్యార్థుల ముంగిట్లోకి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని అందుకుతగినట్లు మనం శిక్షణ పొంది ఉండాలని అన్నారు. పి.ఆర్.ఓ. డా. దండు స్వామి విద్యార్థులను ఉర్రూతలూగించేటట్లు పాటలు పాడారు. కామర్స్ విభాగం అధ్యక్షుడు వినయ కుమార్ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రారంభిస్తున్న కొత్త కోర్సులను, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి భరద్వాజ్, అధ్యాపకులు సుమన్, రజిత, దస్తప్ప, రాధిక, అర్చన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి సహిత నవగ్రహ స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్టపన





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో శుక్రవారం శ్రీ వీరాంజనేయ స్వామి సహిత నవగ్రహ స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్టన ఘనంగా జరిగింది. ఉదయం 8 -00 గంటల నుండి గణపతి పూజ. ప్రాతకాల మంటప ఆరాధన 9,- 47 నిమిషములకు ఉత్తర పాల్గుణనక్షత్ర యుక్త వృష భలగ్న పుష్కరాంశ ముహూర్తమున శ్రీ శ్రీశ్రీ మాధవానంద సరస్వతి కర కరములచే ప్రతిష్టపన కనులపండుగ ఘనంగా జరిగింది. అనంతరం దృగ్ బలి,నేత్రోన్మీలనం, ప్రాణ ప్రతిష్ట, బలిప్రధానం, మహాపూర్ణాహుతి, కింభప్రోక్షణ దేవత దివ్యదర్శనం,హారతి మంత్ర పుష్పం ప్రసాద వితరణ జరిగింది. ముందుగా శ్రీ మాదవానంద సరస్వతి స్వామివారికి, నర్సిం హుల సురేష్ శాస్త్రి, నర్సింహుల రవిశాస్త్రి ఘనస్వాగతం పలికారు కార్యక్రమంలో ఆలయ కమిటీ, యువతీయువకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



బొప్పారం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కుల నిర్మూలన మత వ్యతిరేకత ఉద్యమాలు ఎన్నో జరిపించి ఈ దేశంలో సతి సహగమనం లాంటి కార్యక్రమాలకు దీటుగా ఆడవారికి స్వేచ్ఛ సమానత్వం కల్పించాలని ఉద్దేశంతో తన భార్యకు విద్యను నేర్పి ఆమెతో ప్రత్యేకంగా స్త్రీలకు పాఠశాల నిర్మించి విద్యను అందించారు. వారి యొక్క ఆదర్శ జీవితాలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11 వ తారీఖున ఆయన జన్మదిన వేడుకలు ప్రత్యేకంగా జరుపుకోవాలని దేనికి స్త్రీలు ముఖ్యంగా ముందుకు రావాలని కోరటం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష,అంగన్వాడి నాగమణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలి

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాజీవ్ యువ వికాస పథకం క్రింద వివిధ కార్పొరేషన్లు ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈ-బీసీ,మైనారిటీ లకు మీసేవ కేంద్రాలలో ఇప్పటివరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు పలువురు అట్టి దరఖాస్తు ప్రతులు హార్డ్ కాపీలు కార్యాలయంలో సమర్పించి ఉండలేదు. కావున అట్టి దరఖాస్తుదారులు మరియు సెలవు దినములలో సైతం కొత్తగా దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు కూడా వారి దరఖాస్తులు రెండు సెట్లు సంబంధిత జతపరచ వలసిన ధ్రువ పత్రములతో కలిపి 12-4-2025,13-4-2025,14-04-2025 తేదీలలో సాధారణ సెలవు దినములైనప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయం చింతకాని లో కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారు అని కావున సమర్పించవచ్చును చింతకానిమండల పరిషత్ అభివృద్ధి అధికారి చుంచు శ్రీనివాసరావు తెలిపినారు.

# పిల్లలకు పోషకాహారం తప్పనిసరి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పిల్లలకు పోషకాహారం తప్పనిసరి అని సిడిపివో సౌభాగ్య అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ ఏడవ అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఏడవ నెల నుంచి రెండు సంవత్సరాల వరకు మెదడు బాగా అభివృద్ధి చెందుతుందని, 80% మెదడు ఇప్పుడే వృద్ధి చెందుతుందని కావున వారికి పోషకాహారం ఇవ్వాలని, పరిసరాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పుట్టగానే కేవలం తల్లిపాలు 6 నెలలు పిల్లలకు ఇవ్వాలని అన్నారు. చిరుధాన్యాలతో పిల్లలకు పోషకాహారం అందించాలని తల్లులకు అవగాహన కల్పించారు. పోషకాహారం గురించి ప్రతి ఇంటికి తెలియజేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుమలత, అంగన్వాడీ టీచర్ మహాదేవి, బాలమణి, అరుణ, స్వరూప, ఇంద్రాణి, విజయ, సావిత్రి తదితరులు ఉన్నారు

# శారీరక వైకల్యంతో బాధపడుతున్న బాలిక విజయ గాధ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నిరుపేద శారీరిక దివ్యాంగ బాలికకు చేయూతనిచ్చి వెన్నుదన్నుగా నిలిచి, పాప కళ్ళల్లో ఆనందం కల్పించిన తెలంగాణ సమగ్ర శిక్ష పథకం. చదువుకు దూరమైన చిన్నారికి చేయూతనిచ్చిన సమగ్ర శిక్ష పథకం. ఫోటోలో కనిపిస్తున్నపాప పేరు ఎల్. కల్పన ఎస్సీ సామాజి వర్గానికి చెందిన పాప. తల్లిదండ్రుల పేర్లు ఉపేందర్ సుజాత, వీళ్ళిద్దరూ వ్యవసాయ కూలీలు. పాపకు కండరా ల మధ్య సమన్వయ లోపం వలన అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి, ఈ పాప చింతకాని మండలంలో ప్రతి బుధవారం జరిగే ఫిజియో థెరపీ క్యాంపుకు గతంలో వాళ్ల తల్లిదండ్రులు తీసుకొచ్చేవాళ్ళు. ఈ పాప తీసుకురావడానికి వాళ్ళు చాలా ఇబ్బంది పడేవారు, తరువాత ఈ పాపకు సమగ్ర శిక్ష మరియు, భారత కృత్రిమ అవయవ తయారీ సంస్థ(అలిమ్కో) ద్వారాఈ పాపకు ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. దాని ద్వారా ఆమె పాఠశాలకు వెళ్లడం జరిగింది,పాప ప్రస్తుతం చింతకాని మండల పరిధిలోని నరసింహపురం హరిజన కాలనీలో నివాసం ఉంటున్నది, పాప ప్రస్తుతం 9వ తరగతి జెడ్ పి ఎస్ ఎస్ చింతకానిలో ఇంగ్లీష్ మీడియం లో చదువుతోంది. గత నెలలోఈ పాపకు బ్యాటరీ ఆపరేటింగ్ ట్రై సైకిల్ ఇవ్వడం వల్ల తన స్వతంత్రంగా స్కూలుకి వెళ్లిరాగలుగుతుంది. ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి కూడా స్వతంత్రంగా రాగలుగు తోంది. ఈ బాలిక తల్లిదండ్రులు ఈ సహాయ పరికరాన్ని అందజేసినందుకు,తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సోమశేఖర్ శర్మ కి దివ్యాంగ చిన్నారులమిళిత విద్య జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ కి, చింతకాని మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు కి, భారత ప్రభుత్వం కృత్రిమ అవయవ తయారీ సంస్థ అధికారులకు, చింతకానిమండల విద్యాశాఖ అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మ పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ అధ్యక్షతన మహాత్మా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ మాట్లాడుతూఅంటరాని తనానికి వ్యతిరేకంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగానే ఎన్నో ఉద్యమాలు నిర్మిస్తూ... గొప్ప సంఘసంస్కర్తగా చరిత్రలో మిగిలిపోయిన మహనీయుడని, పేదల పాలిటి మహాత్మా అని గుర్తు చేశారు. చదువుతూనే సమాజాభివృద్ధి జరుగుతుందని గ్రహించిన ఆయన మహిళలకు చదువుకునే హక్కు లేని రోజుల్లో తన సొంత భార్య అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పి, తన చేత ఎంతోమంది మహిళలను చదువుకునేలా చేసిన గొప్ప దార్శనికుడని, కుల, మత, వర్గ, లింగ బేధాలు లేని గొప్ప సమాజం వైపు నడవాలని, విద్య ద్వారానే సమాజంలో మూఢనమ్మకాలు తొలగిపోతాయని, ప్రజలంతా సామాజికంగా, ఆర్థికంగా బలపడతారని, విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ సమాజాన్ని చైతన్యం చేశారని కొనియాడారు. అలాగే ఈనెల 13వ తారీకు ముదిగొండ మండలం, వల్లభి గ్రామంలో అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణకు వస్తున్నటువంటికృష్ణ మాదిగపర్యటనను మండలంలోని అన్ని గ్రామాల ఎంఆర్పిఎస్ కేడర్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్, విద్యార్థి నాయకుడు గుండ్ల రాంబాబు, కృష్ణ, వెంకన్న మరియు యువకులు పిల్లలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఐకెపి సెంటర్లను ప్రారంభించారు.,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందిం చాలానే సంకల్పంతో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగతుర్తి, వెంపటి, గొట్టిపర్తి,తూర్పు గూడెం, గానుగుబండ, కేశ్వపురం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని కోరారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300 మద్దతు ధర ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు.పది సంత్సరాల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణాతో పాటు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ గారితో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈకార్యక్రమం లో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎమ్మార్వో దయానంద, ఎంపీడీవో శేష్ కుమార్,ఏపీవో రాంబాబు, సీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, మండల నాయకులు దాసరి శ్రీను, అజయ్, మాచర్ల అనిల్, కలకోట్ల మల్లేష్, కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్థాయిని పరిశీలించిన జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఇందిరానగర్ లో జరుగుతున్న సమ్మెటివే అస్సెస్మెంట్ - 2 తెలుగు పరీక్షను సందర్శించి పరీక్ష నిర్వహించుచున్న తీరు - పరీక్షలో విద్యార్థుల ప్రదర్శన తీరును పరిశీలించారు. రేపటి ఇంగ్లీష్ పరీక్షలకు సిద్ధమవుతున్న 1 ,2 తరగతుల విద్యార్థుల స్థాయిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తము చేసినారు. సిబ్బంది సమావేశమును నిర్వహించి తల్లి తండ్రులు పాఠశాలకు సంబంధించి నిర్ణయము చేసికొనక ముందే ముందస్తు బడిబాటను నిర్వహించుకొని ప్రవేశముల పెంపుకు కృషిచేయమని కోరినారు. 2024-25 విద్యాసంవత్సరం ముగింపులో ఉన్నందున ఆన్లైన్ లో మార్కుల నమోదు, రిజిస్టర్లు, రికార్డులు తగినంత ముందుగా పూర్తిచేసుకొని చివరి పనిదినము నాడు అందరు విద్యార్థులకు ఆన్లైన్ ప్రగతిపత్రములను ముంద్రించి పంపిణి చేయుటకు సిద్ధము కావలెనని ఆదేశించారు.

# లింగంపేట్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్, బీసీ సెల్ కమిటీ ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి

లింగంపేట్ మండలంలోని ఎల్లారం,మెంగారం, ఎల్లారెడ్డి, ముస్తాపూర్ గ్రామంలో శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు దర్శన్ సాయిలు,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూలగారి రాజు, ఆధ్వర్యంలో ఎస్సీ సెల్,బీసీ సెల్ కమిటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్ నాయక్ సిద్దు గ్రామ అధ్యక్షులు రాములు బాలా గౌడ్ అశోక్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-04-2025
8

## తుంగతుర్తి సర్కిల్ నూతన సిఐగా నరసింహారావు బాధ్యతలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధిపోతారాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి,సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఆయన నాగర్ కర్నూలు జిల్లా డి ఎస్ బి లో పని చేస్తూ బదిలీపై తుంగతుర్తి సీఐగా వచ్చారు.గతంలో ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన శ్రీనివాస్ నాయక్ ఇక్కడ నుండి సూర్యాపేట ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేయబడ్డారు.కావున పలు మండలాల్లోని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు ఏదైనా సమస్యలు ఉంటే మండలాలలోని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోవాలని ఫ్రెండ్లీ పోలీస్ గా ప్రజలకు సేవలు అందిస్తానని వారు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మత్తు పానీయాలకు బానిసలు కావద్దని యువత చెడు మార్గంలో వెళ్లకుండా ప్రతి మండలంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్ ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం విజ్ఞాపన మేరకు సహాయకుని పొదుపు పెంపునకు జీవో ఇచ్చిన ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత





వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు త్రిఫ్ట్ సహాయకుని పొదుపు వాటా 600 నుండి 800 పెంచాలని గురువారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సెక్రటేరియట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి వినతి పత్రం సమర్పించగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించగా శుక్రవారం పెంపుదలతో కూడిన మేమేను విడుదల చేసినందుకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి అఖిలభారత పద్మ శాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ గజం శ్రవణ్ నేత శుక్రవారం ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ చేనేత మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ల కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా చేనేత భరోసా పథకం కింద జియో టాక్ కలిగి ఉన్న ప్రతి చేనేత కార్మికునికి 18000, అనుబంధ కార్మికులకు 6000 చొప్పున మొత్తం 24 వేల రూపాయలు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాల్లో జామ చేయనున్నందుకు, గత నెలలో చేనేత రుణమాఫీ ప్రకటించినందుకు చేనేత కార్మికుల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు

## ఎమ్మెల్సీ అమీర్అలీ ఖాన్‌నీ గజ మాలతో సత్కరించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ కైసర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని హైదరాబాదులోని సియాసత్ ఉర్దూ దినపత్రిక కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కైసర్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం అమీర్ అలీ ఖాన్ తో కైసర్ మాట్లాడుతూ చట్టసభలలో మైనార్టీల పక్షాన తమ గొంతు గట్టిగా వినిపించి మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలి అని కోరడం జరిగింది. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే అలీ ఖాన్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట మైనారిటీల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని రాబోయే చట్ట సభలలో నా గొంతు వినిపించీ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మైనారిటీల సమస్యలను తీసుకెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు.

## ఆదిలాబాద్ గాంధీ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్స్ ఎంబీబీఎస్ పట్టా పొందిన మంజ సుజాత

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి




ఆదిలాబాద్ రిమ్స్ కాలేజ్ లో జరిగిన గాంధీ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్స్ లో ఎంబీబీఎస్ పట్టా పొందడం జరిగిందని మంజ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టా పొందుతున్న చాలా ఆనందమయంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఒక డాక్టర్ దేవునితో సమానం అని, సమాజంలో అందరికీ ఉపయోగపడే డాక్టర్ గా మంచి పేరు సంపాదించాలని లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్సీ చతుర్ సింగ్ నాయక్,బస్సి రాతి నాయక్,బస్సి శ్రీకాంత్, బస్సి లక్ష్మణ్, బస్సి స్నేహ, మంజ గంగమ్మ, బస్సి రవీందర్ ,మంజ నర్సోడ్, మంజ సూతల బాయి, మంజ రవీందర్, మంజ జైపాల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తిలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

### మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి

### ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడారు. సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అని , ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చెప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయి కి ఎదిగినారని తెలిపారు.జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు



కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోదిస్తున్నా మని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం, ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నామని, జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందని ఉన్నారు ,ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోదించటం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకి వెళ్ళని విద్యార్థులని గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందరిని పాఠశాలలో చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని అన్నారు. మనం అందరం తెలిసిన విద్యార్థులని ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు. అంటరానితనం నిర్మూలించేందుకు, మహిళల విద్య , విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని,అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని,జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జ్యోతిబాపూలే గారి అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీ లో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డీసీసీ డి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరీ గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, కొండరాజు, అజయ్ కుమార్, కలకొట్ల మల్లేష్, దాసరి శ్రీనివాస్, మాచర్ల అనిల్ కుమార్, మంగళపల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం కలన్‌లో రాజ్యాంగ పరిరక్షణ (జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి



గాంధారి మండలంలోని గౌరారం కలన్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జై బాపు జై సవిధన్ జై భీం యాత్ర గాంధారి మండల ఇన్చార్జి లింగ గౌడ్ మరియు గాంధారి ఎఎంసి చైర్మన్ భండారి పరమేష్ గారు మాట్లాడుతూ,...భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక. ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం. అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కమ్మరి సంగమేశ్, గాంధారి టౌన్ ప్రెసిడెంట్ సంగని బాబా ,సింగసాని శ్రీనివాస్ , యూత్ అధ్యక్షులు బీస గణేష్,ఉపాధ్యక్షులు మేల్దే లక్ష్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెల ప్రవీణ్ గౌడ్, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ వినోద్, సీనియర్ నాయకులు చందు కృష్ణ గౌడ్, ఖాన్ సహబ్ ఇస్మాయిల్, అంజయ్య అన్వేష్ గౌడ్,గాజుల రాములు,గెయిని శంకర్,సాయిరాం,యూత్ నాయకులు గైని బాలు, బామన్ సురేష్, ఆంజనేయులు,అనిల్, అహ్మద్, అనిల్ కుమార్,ఆకాశ్,రాజు,ప్రల్హాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట తండాలో శుక్రవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారు మంజ భారతీయ 24000, జరుపల బలరాం 18000, జరుపుల లలిత రమేష్ 18,000 అందజేసినట్లు లింగంపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నసరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సభావాత్ రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రకాష్ దేవి సింగ్,గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు మహేందర్, కృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలే కు అక్షర నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి మున్సిపాలిటీ ప్రాంగణంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతి బాపులే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దోమకొండ కు చెందిన లెక్చరర్ వైద్య శేశవరావు పూలే జీవితాన్ని అక్షేప్పించి వినిపించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సబ్ కలెక్టర్ తో జిల్లా గ్రంథాలయ చెర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర బి.సి,ఎస్.సి నాయకులు ,ప్రతినిధులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

## నేడు శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం

### రేపు కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని పేట్ సంగం గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం నేడు ఉంటుందని ఆలయ కమిటీ, ఉమ్మడి పేట్ సంగం ప్రజలు తెలిపారు. ఉదయం గణపతి పూజ మూలామూర్తులకు అభిషేకం అర్చన కార్యక్రమాలు సాయంత్రం ఎడ్ల బండ్ల ప్రదర్శన, అర్చనాలు,సామూహిక భక్తి కార్యక్రమాలు తెలుగు,మరాఠి భజనలు, కోలాటాలు,పల్లకి సేవ శోభాయాత్ర రథోత్సవం పై స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. మరుసటి రోజున ఉదయం కుస్తీ పోటీలు జాతర మరియు సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో వివిధ గ్రామాల మల్ల యోధులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పాత్రులు కగలరని, అలాగే విజయవంతం చేయాలని కోరారు

## సభకు ఉత్సాహంగా తరలి రావాలి

### కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలిరావాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తా వద్ద ఆయన కార్యకర్తలతో మాట్లాడి వారికి దిశా నిర్దేశం చేశారు. సభకు బయలుదేరేటప్పుడు తమ గ్రామాలలో ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించాలని సూచించారు. సభకు సమయానికి చేరుకోవడానికి ముందస్తు ప్రణాళిక వేసుకొని బయలుదేరాలని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తీగల నాగాగౌడ్, నాయకులు గైని రమేష్, ఎండి ఉమర్, పడిగెల విట్టల్ రావు,ఎండి రంజాన్, నల్లవెల్లి రాజిరెడ్డి ,బత్తిని తిరుపతి, ప్రభాకర్, రాజయ్య, సల్మాన్,ఇమ్రాన్, పెద్ద బూరి విట్టల్, మచ్చర్ల రాజు, పథకం సతీష్, మధుపట్ల రాజు ,సుధాకర్ రావు, గంగాధర్, గొల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలి

### మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే కు భారతరత్న ప్రకటించాలని ఉమ్మడి సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఎదిగిన మహా వ్యక్తి జ్యోతి రావు పూలే అని అన్నారు. దేశంలో బాల్యవివాహాలను నిలిపివేయడానికి ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. అంతే కాకుండా వితంతువులకు రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన ప్రజలను జాగృతం చేశారన్నారు. ఉన్నత వర్గాలకే విద్య కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు కూడా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించిన వ్యక్తి పూలే అన్నారు. మహిళలకు చదువు అవసరమని గుర్తించి మొట్టమొదట తన సతీమణి సావిత్రిబాయి పూలే అక్షరాలు నేర్పి, సమాజంలోని మహిళలకు విద్యాభ్యాసం చేయించిన వ్యక్తిని కొని ఆడారు. దేశంలో అట్టడుగు వర్గాల ప్రజలను చైతన్యం చేసి సమాజంలో మనం కూడా తలెత్తుకొని బతకాలంటే చదువు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇలాంటి మహా వ్యక్తి భారతరత్న ఇవ్వడంలో తప్పేముందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మంచి మనసుతో ఆలోచించి భారతరత్న ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కలాలి సాయ గౌడ్, గొల్ల మల్లేష్, వెంకట్ స్వామి, లక్ష్మణ్, హరీష్ ,చంద్రం ,రామారెడ్డి శేఖర్, ఎల్లయ్య, కొమురయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
12-04-2025


# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్

## సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ సబ్ కలెక్టర్ దొంగ్లి నుండి బిర్కూర్ వైపు వెళుచుండగా బిర్కూర్ బ్రిడ్జి క్రింద నదిలో కుర్ల శివారులో (02) ట్రాక్టర్‌లలో అక్రమంగా ఇసుక నింపుటకు ప్రయత్నించుచుండగా గమనించి వాటిని పట్టుకొనుటకు ప్రయత్నించగా వారు పారిపోయినారు.అప్పుడు ఇసుక అక్రమ రవాణా కొరకు వాడుచున్న దారిని గమనించి దొంగ్లీ, బీర్కూర్ మండలాల తహసీల్దార్ లు,సబ్ ఇన్స్‌పెక్టర్‌లు, రెవిన్యూ పోలీసు సిబ్బంది ,సబ్ కలెక్టర్ సమక్షంలో జెసిబి మిషన్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేయు దారిని తొలిగించినారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించిన నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సబ్ కలెక్టర్ తెలియ చేశారు.ఈ దారిని మళ్ళీ ఏర్పాటు చేసినా,ఇసుక అక్రమ



రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ తెలిపారు .

# నేడు తెలంగాణ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి

గాంధారి మండల కేంద్రంలో నేడు తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం సమావేశం ఉదయం 11 గంటలకు ఉంటుందని జిల్లా కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య సంఘం సభ్యులు అందరూ హాజరుకావాలని తెలిపారు.

# ఘనంగా మన్నేసాయి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోగ్రామ నాయకులఆధ్వర్యంలో జరిగిన బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు జన్మదినం సందర్భంగా బోర్లం గ్రామ నాయకులు దళిత పెద్దలు యువకులు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జన్మదిన వేడుకలు నిర్వహించి సన్మానం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బాన్స్వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి , బోర్లం గ్రామ నాయకులు మిత్ర బృందం ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ గౌడ్ గోపన్ పల్లి సాయిలు,సయ్యద్ జలీల్, నల్లోళ్ల సాయిలు, మన్నె అనిల్ కుమార్, మన్నె రమేష్, జోగుళ్ళ మోహన్, మన్నె నాగభూషణం, మన్నే ఐకెపి సాయిలు,మద్దెల్ చెర్ గంగారాం, మన్నె సురేష్ ,సయ్యద్ మెహరాజ్, సయ్యద్ అమీన్,అవేజ్ భాయ్ ,మన్నే అనీష్ ,మన్నె సాయిలు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# కుటుంబ ప్రయోజనాలకే వారి ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)..

ఆడుతుంటారని, జాతీయ ప్రయోజనాల దృష్టితో కాకుండా కుటుంబ ఆధారిత మద్దతు, కుటుంబం కేంద్రంగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించి వారు సాగుతుంటారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గంలో సభలో మాట్లాడుతూ, 'అధికారం కైవసం కోసం రాత్రింబవళ్లు ఆటలు ఆడుతుండేవారి సూత్రం 'పరివార్ కా సాథ్, పరివార్ కా వికాస్ (కుటుంబ మద్దతు, కుటుంబ వికాసం)' అని ఆరోపించారు. భోజ్‌పురిలో ప్రజలకు శుభాకాంక్షలతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీ దళిత సంస్కర్త మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. సాంఘిక సమానత్వానికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషిని మోడీ గుర్తు చేశారు. సర్వతోముఖాభివృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధాని పునరుద్ఘాటిస్తూ, 'కొత్త శక్తితో వారి సిద్ధాంతాలను మేము ముందుకు తీసుకువెళుతున్నాం' అని ఆయన చెప్పారు.

# కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం సూత్ర, పాత్రధారి రేవంత్ రెడ్డినే

(మొదటి పేజీ తరువాయి)..

వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు.

# అమ్మ భాష తెలుగుకు దూరం చేయడం సరికాదు...

## తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

రాష్ట్ర ప్రభుత్వం సంస్కృతం అమలు చేయాలని చూడడం తప్పు కాదని, అమ్మ భాష తెలుగుకు విద్యార్థులను దూరం చేయడం మాత్రం సరికాదని గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్( 475 )రాష్ట్ర కౌన్సిలర్ ఎన్ .లక్ష్మణ్, అసోషియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జూబ్రే గంగాధర్ ,జెట్టి విజయ్ కుమార్ లు అన్నారు .ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకట న విడుదల చేశారు.ప్రభుత్వం జూనియర్ కళాశాలలో సెకండ్ లాంగ్వేజ్ గా సంస్కృతం అమలు చేయాలని అంశంపై ఇంటర్ బోర్డు తొందరపాటు పడుతోందని తొందర పడొద్దు అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన జాతీయ విద్యా విధానం సైతం మాతృభాషకు ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు.టెన్త్ వరకు మరియు డిగ్రీలో లేని సంస్కృతం కేవలం ఇంటర్మీడియట్ లో మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. సంస్కృతం అమలుపై తాజాగా ఇంటర్మీడియట్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతం బోధించడానికి తెరవెనుక కొంతమంది చేసిన కుట్రలను అప్పట్లో అడ్డుకున్నామని గుర్తు చేశారు. మేధావులు ఉపాధ్యాయులు విద్యార్థి సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా కార్పొరేట్ కాలేజీల మార్కుల కోసమే ఈ సంస్కృతం తెరపైకి తెచ్చారని వారు విమర్శించారు.గ్రూప్స్ తదితర ఉద్యోగ నియామకల్లో విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేని సంస్కృతం మార్కుల కోరకే ఉంచాలని చూస్తుంటే మాత్రం ప్రభుత్వం పునరాలోచన చేయాలని సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు

# రోడ్లపై ఒరిగిన చెట్లు.. పట్టించుకోని ఆర్అండ్ బీ అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై ఎమ్మెసిఫారం-సాటాపూర్ గేటుల మధ్య రోడ్డుపై ఒరిగిన చెట్లను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కురిసిన వర్షం,ఈదురుగాలుల వల్ల రోడ్లపై,విద్యుత్ లైన్లపై చెట్లు కూలిపోయాయి,దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుగా వచ్చే వాహనాలు కనబడడం లేదని, ద్విచక్ర వాహనదారులు చెట్ల కొమ్మలకు తగిలి గాయాల పాలవుతున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించాలని,రోడ్లపై రాకపోకలు సుగమం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ సమస్యను త్వరగా పరిష్కరించడానికి, అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించాలని, ప్రజల ఇబ్బందులను నివారించాలని కోరుతున్నారు.





# వివాహ వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి



గాంధారి మండలంలోని రాంపుర్ గడ్డ తండాలో శుక్రవారం రోజు జరిగిన పోతంగల్ మాజి ఎంపీటీసీ హేమ్లా నాయక్ కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విచ్చేసి నూతన వధువు- వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిచ్కుందలో బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో, బస్తీ చలో అభియాన్ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలంలో గావ్ చలో,బస్తి చలో అభియాన్ మహో త్సవాన్ని శుక్రవారం బండరేంజల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిచ్కుంద మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు మాట్లాడుతు బంధరేంజల్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా మండల పరిధిలోని శక్తి కేంద్రాల ఇన్చార్జిలతో , బూత్ కమిటీ కార్యకర్తలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, బండ రెంజల్ బూత్ లో ఉన్న దేవాలయాలను పరిశుభ్రత చేయాలని ,అంగన్వాడీలను విజిట్ చేయాలని ,పాఠశాలలను సందర్శించాలని బిజెపి సీనియర్ నాయకులను సన్మానం చేయాలని, పలు కార్యక్రమాలను బూతు స్థాయిలో ప్రతి ఒక్క బూతు కమిటీ సభ్యులు నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరుణతార, విశిష్ట అతిథిగా జైరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పటేల్ గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు, బండరింజల్ గ్రామ భూత అధ్యక్షులు గంగాధర్, పుండలిక్, తదితరులు, పాల్గొన్నారు.

# పీ.ఎస్.ఆర్. జర్నలిస్ట్ కాలనీ సందర్శించిన మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నీ పిఎస్ఆర్ జర్నలిస్ట్ కాలనీ శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జర్నలిస్ట్ కాలనీ సందర్శించడం జరిగింది. కాలనీలోని నీటి సమస్య, పారిశుద్ధ్యం విషయంపై కాలనీ వాసులతో చర్చించడం జరిగింది. కాలనీ లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఉండడంతో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, జర్నలిస్టులు రాశ్వర్ రెడ్డి, మోహిన్ , అరుణ్ రెడ్డి లు, పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వాడమండలంకొత్తాబాద్ గ్రామంలో చలివేంద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ చేతుల మీద ప్రారంభించడం జరిగింది. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల చలివేంద్రం గ్రామ ప్రజలకు తోడ్పాటు ఇస్తుందని, శుభ్రమైన చల్లని నీరు గ్రామ ప్రజలకు అందించడం పట్ల గ్రామస్తులను ప్రత్యేకంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. గ్రామంలోని యూత్ సభ్యులు చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు రావడం వలన మంత్రి అంజవ్వగణేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సంఘసంస్కర్త.. సామాజిక తత్వవేత్త.. మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేఖ్ సలాం కళాశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి షేఖ్ సలాం, సి డి సి మెంబర్స్ ఎజాస్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ హకీమ్ అధ్యాపకులు స్వరూప్, జూనియర్ అసిస్టెంట్లు అబ్దుల్ రజాక్ , పరమేష్, రజని, కళాశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బొర్లంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మన్నె అనిల్ కుమార్ మాట్లాడుతూ చరిత్ర మరవడానికి వీలులేని గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో మన్నె చిన్న సాయిలు, డాక్టర్ సాయిలు, సయ్యద్ జలీల్, జగ్గ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999